## క్లుప్తంగా

### కళాభారతి నిర్మించాలని మంత్రికి వినతి

**రామగిరి(నల్లగొండ):** నల్లగొండ పట్టణంలో కళా భారతి నిర్మించాలని కోరుతూ కళా భారతి సాధన సమితి సభ్యులు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కోమటి కళా సమితి అధ్యక్షుడు బక్క పిచ్చయ్య, సాహితీ మేఖల సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ భాషా శిబిరం

**రామగిరి(నల్లగొండ):** నల్లగొండ పట్టణంలోని కేంద్రియ విద్యాలయంలో భారతీయ భాషా శిబిరం సోమవారం ప్రారంభమైంది. వారం రోజులపాటు జరిగే ఈ శిబిరంలో 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు తెలుగు, మలయాళం భాషల ప్రాథమికాలు వర్ణమాల, ఒత్తులు, గుణింతాలు బోధిస్తారు. ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక




**మునుగోడు:** వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు మండల నూతన కమిటీని సోమవారం జిల్లా కార్యదర్శి బొల్లగ్గారి నర్సింహ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగారంకు చెందిన ఉప్పునూతల రమేష్, ప్రధాన కార్యదర్శిగా పులిపలుపుల గ్రామానికి చెందిన కాయితం వెంకన్న ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గోసుకొండ మారయ్య, యాదయ్య, పెద్దమామిడి జానయ్య, ఇరిగి జయమ్మ, రేవెల్లి అంజయ్యలు ఎన్నికయ్యారు.

**నల్లగొండ టౌన్ :** కమర్షియల్ టాక్స్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీని సోమవారం టీఎన్‌జీఓ భవన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కె.అమరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా పి.నవీన్‌కుమార్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.కిరణ్‌కుమార్, కోశాధికారిగా టి.రఘువీర్‌చందర్, ఉపాధ్యక్షులుగా ఏ.రవీంద్ర, పి.యాదమ్మ, జాయింట్ సెక్రటరీలుగా ఎండీ.ఖాజామొయినొద్దీన్, వి.నర్సింహారెడ్డి, కార్యాలయ కార్యదర్శిగా రమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.రామ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. నూతన కమిటీని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జే.శేఖర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు డివరాజు, ప్రదీప్, సైదులు, రణదీవె, దుర్గయ్య,, ముజాయిద్ పాషా, వెంకటేశ్వర్‌రావులు అభినందించారు.

### వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**చిట్యాల:** అన్ని రకాల ఒత్తిడులను తట్టుకునేందుకు ప్రతిఒక్కరూ వ్యక్తిగత శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాలలో బక్కతట్ల యశ్వంత్ సాయి నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పట్టణంలో హైవే రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మాజీ మున్సిపల్ మాజీ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ పాల్గొన్నారు.

### ఉద్యమకారులకు సత్కారం

**నకిరేకల్ :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను సోమవారం నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు ఊట్కూరి ఏడుకొండలు, నూక సైదులు, చౌగోని శంకర్‌గౌడ్, వంటెపాక సుందర్, చింత మల్ల శ్రీను, యాతాకుల సోమయ్య, మేకల రమేష్, చెరుకు వెంకటాద్రి, గిద్దె అంజయ్య, బొల్లికొండ లింగయ్య పాల్గొన్నారు.

### బస్ సర్వీసులు ప్రారంభం

**చిట్యాల:** చిట్యాల నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో వారు రెండు ఆర్డినరీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ బస్సులు ప్రతిరోజు ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, సాయంత్రం 4 గంటలకు చిట్యాల ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి బయలుదేరుతాయి. పదిహేను రోజుల క్రితం దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసీ డిపో నుంచి నాలుగు డీలక్స్ బస్‌లు దిల్‌సుఖ్‌నగర్ నుంచి చిట్యాలకు వచ్చేవి. ఈ బస్ సర్వీసులతో నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో ఆదాయం తగ్గిపోతుందని నార్కట్‌పల్లి డిపో అధికారులు డీలక్స్ బస్‌లను నిలిపివేయించారు. చిట్యాల నుంచి దిల్‌సుఖ్‌నగర్ వరకు బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికుల నుంచి డిమాండ్ రావడంతో రెండు ఆర్డినరీ బస్సు సర్వీసులను నార్కట్‌పల్లి డిపో అధికారులు ప్రారంభించారు.

### సిబ్బందికి సన్మానం

**శాలిగౌరారం:** వన నర్సరీలో మొక్కల పెంపకంలో 100 శాతం లక్ష్యాన్ని సాధించిన పెర్కకొండారం గ్రామపంచాయతీ వన సేవకురాలు పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్‌ను ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్ళూరి మురళి, డీసీసీ ఉపాధ్యక్షుడు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, ఏపీఓ జంగమ్మ, ఈసీ వెంకటాచారి, ఎంపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, కార్యాలయాలు, వివిధ సంస్థల ఆవరణలో జాతీయజెండా ఎగురవేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్


జెండా ఎగురవేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్


మునుగోడు : జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ టూటౌన్: ఎంజీ యూనివర్సిటీలో..


తిప్పర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..


కనగల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


నల్లగొండ టూటౌన్: బీఆర్ఎస్ కార్యాలయంలో ..


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి


నల్లగొండ టూటౌన్: బీజేపీ కార్యాలయంలో..


తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన


నల్లగొండ టూటౌన్: మున్సిపల్ కార్యాలయంలో..


శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్సీ


విద్యుత్ కార్యాలయంలో..


నార్కట్‌పల్లి: జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ


కట్టంగూర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


చిట్యాల : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్


కేతేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో..


మునుగోడు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


మర్రిగూడ: తహసీల్దార్ కార్యాలయంలో..


తెలంగాణ తల్లికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు


జెండాకు వందనం చేస్తున్న జిల్లా జడ్జి నాగరాజు


నల్లగొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు


శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద..


అమరుల స్తూపానికి నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్, ఎస్పీ

## ఎస్ఆర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ


పవన్


సుమన్

**నల్లగొండ:** జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నల్లగొండలోని చర్లపల్లి ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు సపావత్ పవన్ 204వ ర్యాంకు, బర్మావత్ సుమన్ 1049వ ర్యాంకులు ఆలిండియా స్థాయిలో సాధించినట్లు కళాశాల జోనల్ ఇన్‌చార్జ్ దోనాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను నల్లగొండ బ్రాంచ్ అసిస్టెంట్ జోనల్ సతీశ్‌రెడ్డి, డీన్ కిశోర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఏవో సరితారెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**చిట్యాల:** ప్రతి ఒక్కరూ రోజూ ఒక గంట యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతులు ఉండవచ్చని చిట్యాల మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో 11వ యోగా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ సిబ్బందికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుజ్జత్ ఫాతిమా, హోమియో డాక్టర్ తయ్యబా కౌసర్, యోగ ఇన్‌స్ట్రక్టర్ కె.భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

**కేతేపల్లి :** విత్తనాలు, ఎరువులను ప్రభుత్వ అనుమతి ఉన్న డీలర్ షాపుల వద్ద మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం ఏఈఓ ఉమేష్ సూచించారు. భీమారంలోని రైతు వేదిక భవన్‌లో సోమవారం రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం భీమారంలోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**కట్టంగూర్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు ప్రచార జాతాను సోమవారం కట్టంగూర్‌లో ఎంఈఓ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రచార జాతా కల్మెర, మునుకుంట్ల, ఈదులూరు, పరడ, పందెనపల్లి గ్రామాల్లో నిర్వహించారు.

## చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**నకిరేకల్:** నకిరేకల్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్యే వీరేశం జన్మదిన వేడుకల్లో కేతేపల్లికి చెందిన పట్టేటి చంద్రయ్య నుంచి రూ.10,500 నగదు కొట్టేసిన ఇద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. బాధితుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు చోరీకి పాల్పడింది మిర్యాలగూడకు చెందిన ధరావత్ రవీంద్ర, నామిని నాగరాజుగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

# నిస్వార్థంతో పనిచేస్తేనే అభివృద్ధి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


విత్తనాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు:** ప్రజా ప్రతినిధులు, నాయకులు నిస్వార్థంతో పనిచేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మునుగోడు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ ఎవరైతే ప్రజలకు సేవచేస్తారో వారికి రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తాను మద్దతు ఇస్తానన్నారు.

**నకిలీ విత్తనాలు విక్రయించొద్దు**

ఫర్టిలైజర్ వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను మునుగోడులో ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు ఇస్తే సంబంధిత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. చీకటిమామిడి, కొంపల్లి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, నారబోయిన రవి ముదిరాజ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజుగౌడ్, దోటి నారాయణ, తాటికొండ సైదులు, జాల వెంకన్న, బూడిద లింగయ్య యాదవ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి

**నకిరేకల్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. నకిరేకల్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం వల్ల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఈ నెల 4,5,6 తేదీల్లో జరగబోయే సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సాకుంట్ల నర్సింహ, శశికళ, సరికొండ శివ, లక్ష్మి, స్వరూప, సైదులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం


జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్సీ సత్యం

**నల్లగొండ టౌన్ :** ఎంతో మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నల్లగొండలోని ఆ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, పబ్బు వీరస్వామి, బొల్లగ్గారి నర్సింహ, జిల్లా యాదయ్య, కేఎస్‌రెడ్డి, ముండ్ల ముత్యాలు, సుజాత, జె.విజయలక్ష్మి, కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, కౌసల్య, చింత ధనలక్ష్మి, మదార్, సీతారాములు, నారాయణ, దశరథ, అక్కలయ్య, చంద్ పాల్గొన్నారు.

# కనులపండువగా ఆలయ వార్షికోత్సవం

**కట్టంగూర్ :** మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో సోమవారం 15వ వార్షికోత్సవాన్ని పురోహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప, సాయిబాబా విగ్రహాలకు గురుస్వామి వంగూరి లక్ష్మయ్య, ఆలయ పూజారి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గాదగోని వెంకన్న గౌడ్, మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు, పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సింహ, శ్రీను, దానయ్య, శివప్రసాద్, రావిరాల వెంకటేశ్వర్లు, పోగుల నర్సింహ, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న రవీంద్రకుమార్

**నల్లగొండ టూటౌన్:** తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాతంగి జానయ్య ఆధ్వర్యంలో పలు కుటుంబాల వారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, కందు లక్ష్మయ్య, వనపర్తి జ్యోతి, వెంకట్‌రెడ్డి, విజయారెడ్డి, చిరంజీవి, నామ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బీమా చెక్కు అందజేత**

గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన నల్లగొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎండీ.అబ్బాస్ అలీకి పార్టీ చేయించిన బీమా స్కీం కింద మంజూరైన రూ.2లక్షల విలువ గల చెక్కును సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో అబ్బాస్ అలీ కుమారుడు వాసింకు మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్ అందజేశారు. మాలె శరణ్యారెడ్డి, రామచంద్రనాయక్, చీర పంకజ్‌యాదవ్, అభిమన్యు శ్రీనివాస్, ఎచ్చయ్య, బోనగిరి దేవేందర్, గణేశ్, జమాల్‌ఖాద్రీ పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**నార్కట్‌పల్లి :** మండల వ్యాప్తంగా ఈ నెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న పోతనేనిపల్లి, నబిడిగూడెం, 4న చౌడంపల్లి, నక్కలపల్లి, 5న నార్కట్‌పల్లి, శాపల్లి, 6న ఔరవాణి, నెమ్మాని, 9న బి.వెల్లంల, తిరుమలగిరి, 10న ఎల్లారెడ్డిగూడెం, అమ్మనబోలు, 11న ఏపీ లింగోటం, చిప్పలపల్లి, 12న చెర్వుగట్టు, అక్కెనపల్లి, 13న మాధవఎడవల్లి, తొండల్‌వాయి 16 మాంద్ర గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

**శాలిగౌరారం మండలంలో..**

**శాలిగౌరారం:** మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ యాదగిరి తెలిపారు. మంగళవారం తుడిమిడి, ఉప్పలంచ, రామాంజాపురం, 4న ఇటుకులపహాడ్, వద్దిపాముల, 5న గురుజాల, మనిమద్దె, 6న వంగమర్తి, ఎస్‌జి కొత్తపల్లి, 9న శాలిగౌరారం, జాలోనిగూడెం, తిరుమలరాయుని గూడెం, రామగిరి, వల్లాల, 10న పెర్కకొండారం, అడ్లూరు, 11న పాతకొండారం, భైరవునిబండ, 12న చిత్తలూరు, ఆకారం, 13న ఊట్కూరు, బండమీదిగూడెం, శాలిలింగోటం, 16న మాధారంకలాన్, తక్కెళ్ళపహాడ్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**మర్రిగూడ మండలంలో..**

**మర్రిగూడ:** మండల వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెల 11 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. 3న సరంపేట, బట్లపల్లి, 4న కొండూరు, యరగండ్లపల్లి, అజ్జిలాపురం, 5న దామెరబీమనపల్లి, కమ్మగూడెం, తిరగండ్లపల్లి, 6న ఇందుర్తి, శివన్నగూడ, రాంరెడ్డిపల్లి, తమ్మడపల్లి, 9న వట్టిపల్లి, లెంకలపల్లి, 10న ఖుదాబాక్షపల్లి, మేటిచందాపురం, కొట్టాల, 11న వెంకేపల్లి, మర్రిగూడ గ్రామాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**తిప్పర్తి మండలంలో..**

**తిప్పర్తి:** భూ సమస్యలు పరిష్కరించడానికి మంగళవారం నుంచి మండలవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తిప్పర్తి తహసీల్దార్ పరుశురాం తెలిపారు. 3న తానేదార్‌పల్లి, దుప్పలపల్లి, 4న మామిడాల, రాజుపేట, 5న తిప్పర్తి, కేశరాజుపల్లి, 6న కంకణాలపల్లి, జంగారెడ్డిగూడెం, 9న గంగన్నపాలెం, పజ్జూరు, 10న గడ్డికొండారం, ఇండ్లూరు, 11న సర్వారం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## వంద రోజుల యాక్షన్ ప్లాన్ ర్యాలీ

**నకిరేకల్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో సోమవారం నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ రషీద్ అబ్దుల్లా, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

## లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

**నకిరేకల్ :** మండలంలోని పాలెం గ్రామంలో గల కుర్మగిరి శ్రీసుందరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో అన్నమయ్య కళా సమితి అధ్యక్షురాలు గండేపల్లి సుమలత పాల్గొని స్వామివారి కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 4 నుంచి శిక్షణ తరగతులు

**గట్టుప్పల్ :** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 4,5,6 తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో టౌన్ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్, పెద్దగాని నరసింహ, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం, రబ్బాని, ముసుకు బుచ్చిరెడ్డి, నల్లవెల్లి భిక్షం, యాదిరెడ్డి, యాదయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.